క్లుప్తంగా

నేర రహిత సమాజం అందరి బాధ్యత



సమావేశంలో జిల్లా కోర్టు సివిల్ జడ్జి

యాదమరి: పౌరులు చట్టాలపై అవగాహన కలిగి నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని జిల్లా కోర్టు సివిల్ జడ్జి భారతి పిలుపునిచ్చారు. మండలంలోని దిగువ కణతల చెరువులో బుధవారం చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆర్థికపరంగా వెనుకబడిన వారు చట్టాలపై అవగాహన లేక న్యాయానికి దూరమవుతున్నారని చెప్పారు. తహసీల్దార్ పార్థసారథి, ఎంపీడీవో వేణు మాట్లాడుతూ, రాజ్యాంగంలోని హక్కులకు భంగం కలగకుండా న్యాయ వ్యవస్థ రక్షణ కల్పిస్తోందని వివరించారు. ఎస్‌ఐ ఈశ్వరయ్య, న్యాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయినులకు సన్మానం



బంగారుపాళెం: మండలంలోని కొదలమడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం రవీంద్రప్రసాద్ మాట్లాడుతూ, సమాజంలో మహిళాశక్తి అద్వితీయమైందన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని చెప్పారు. అనంతరం సీఆర్‌సీ కార్యదర్శి సుజాత చేతుల మీదుగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రమ, హేమలత, లలిత, స్వరాజ్యకుమారి, శారద, భారతిని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమీన్‌హుస్సేన్, బాలాజీ, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటివద్దకే వైద్యం



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ రష్మిత

గుడిపాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంతో ప్రజల ఇంటి వద్దకే వైద్యం వస్తోందని బొమ్మసముద్రం ప్రాథమిక వైద్యాధికారి రష్మిత అన్నారు. మండలంలోని మరకాలకుప్పం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 63 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి ఇంటి వద్దనే ఆరోగ్య సేవలను అందించారు. వైద్య సిబ్బంది శశికళ, యమున, రాధ, దేవప్రీత పాల్గొన్నారు.

చుక్కావారిపల్లెలో..

ఐరాల: మండలంలోని చుక్కావారిపల్లెలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలిచ్చారు. గర్భవతులు, బాలింతలకు పరీక్షలు చేయించారు. బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేయించి మందులు అందజేశారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఆర్వోకు ఫిర్యాదు



డీఆర్వోకు డైరీని అందజేస్తున్న నాయకులు

చిత్తూరు కలెక్టరేట్: రెవెన్యూ సమస్యలపై డీఆర్వో మోహన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశామని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునస్వామి తెలిపారు. ఈ మేరకు ఆ సంఘం నాయకులు బుధవారం డీఆర్వోను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుడిపాల మండలం శ్రీరంగంపల్లి దళితవాడలో ఇళ్ల స్థలాలు లేని దళితులకు పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేయించి, పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం డీఆర్వోకు డైరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు కుమార్, జయచంద్ర, సతీష్ పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

తవణంపల్లె: గర్భవతులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని వెంగంపల్లెలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ గర్భవతులు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుబ్రమణ్యం రెడ్డి, ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

కొండ్రాజుకాలువలో ఫ్యామిలీ డాక్టర్

మండలంలోని కొండ్రాజుకాలువలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ కేశవనారాయణ రోగులకు పరీక్షలు చేయించారు. గర్భవతులు, బాలింతలు, బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేయించి మందులు అందజేశారు.

కదం తొక్కిన యువత



- నగరంలో హోరెత్తిన యువత పోరు
- భారీగా పాల్గొన్న విద్యార్థులు యువత, నాయకులు
- హామీలు నెరవేర్చాలంటూ నినాదాలు



అమూల్ డెయిరీ వద్దకు చేరుకున్న యువతతో విజయానందరెడ్డి, సునీల్‌కుమార్, వెంకటేగౌడ, కృపాలక్ష్మి

చిత్తూరు కలెక్టరేట్/కార్పొరేషన్: విద్యార్థులు, యువత సమస్యలపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం యువతపోరు కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగభృతి ఇవ్వాలని, వైద్య కళాశాలను ప్రైవేటు పరం చేయరాదని డిమాండ్లతో యువత కదం తొక్కారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దొడ్డిపల్లెలోని సప్తకనికలమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమూల్ డెయిరీ వద్దకు చేరుకోగా ఆయన నాయకత్వంలో, చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, మాజీ ఎంపీ రెడ్డెప్ప, పూతలపట్టు, పలమనేరు మాజీ ఎమ్మెల్యేలు సునీల్‌కుమార్, వెంకటేగౌడ, జీడీనెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి, పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే లలితకుమారి విద్యార్థులు, యువత భారీ ఎత్తున తరలివచ్చారు. వేలాది మందితో కలెక్టరేట్ వద్దకు ర్యాలీగా ప్లకార్డులు చేపట్టి నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు కేపీ శ్రీధర్, ప్రకాష్, జయపాల్, గాయత్రీదేవి, లీనారెడ్డి, హరిణిరెడ్డి, అంజలిరెడ్డి, జ్ఞానజగదీష్, రాహుల్‌రెడ్డి, చాన్‌బాషా, ఆను, మనోజ్‌రెడ్డి, శశిదీప్‌రెడ్డి, విష్ణు, కృష్ణామూర్తి, ధనంజయరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బుజ్జిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, హరిరెడ్డి, మనోహర్‌రెడ్డి, మనోహర్, శిరీష్‌రెడ్డి, కుమార్‌రాజా, జగదీశ్వరరెడ్డి, సురేష్ రెడ్డి, చిన్నారెడ్డి, ప్రేమ్, కృష్ణారెడ్డి, మధురెడ్డి, మనోహర్, టిమ్ము, భాగ్యలక్ష్మి, శిరీష్‌రెడ్డి, హేమారెడ్డి, మధురెడ్డి, అన్బు, లక్ష్మణస్వామి, చల్లాముత్తు, మురళీరెడ్డి, చక్రి, వినోద్,దేవరాజులు, కౌసర్, రమేష్, ప్రేమ్, ఉన్ని, అల్తాఫ్, నారాయణ, త్యాగ, ప్రతిమారెడ్డి, భాస్కర్, సంపత్, రాబర్ట్, ఢిల్లీప్, రాంగణేష్, సుదర్శన్, సుబ్రమణి, జయరామ్, వేలుస్వామి, నవీన్, రమేష్, వెంకటేష్ రెడ్డి, సీమన్‌రాజ్, దీన, విజయ్, మస్తాన్, రంజిత్, రాజేష్, హరీషారెడ్డి, వెంకటప్రసాద్, రెడ్డెప్ప, మనోహర్‌నాయుడు పాల్గొన్నారు.

చదువుకు దూరం చేయాలని..



పేద విద్యార్థులను చదువుకు దూరం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించలేదు. కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది. ఉన్నద చదువుల కలలను నీరుగార్చే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుంది.

– భానుప్రకాష్, డిగ్రీ, చిత్తూరు

ఇంటికో ఉద్యోగం ఏదీ



టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించినట్టు ఇంటికో ఉద్యోగం కల్పించాలి. దీనికి సంబంధించిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి. నిరుద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి మంజూరు చేయాలి. అలా చేస్తే ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లకు వెళ్లే పేద విద్యార్థులకు వెసులుబాటుగా ఉంటుంది.

–విజయ్‌కృష్ణ, డిగ్రీ విద్యార్థి, చిత్తూరు

విద్యార్థులకు అన్యాయం



ప్రభుత్వం మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో పెట్టి పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఫీజు కట్టకపోవడంతో కళాశాలల నుంచి విద్యార్థులను పరీక్షలు రాయించకుండా తరిమికొడుతున్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న విద్యార్థులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.

–విఘ్నేష్, డిగ్రీ విద్యార్థి, తిరుపతి

ఈ ఐదేళ్లు కష్టాలేనా?



ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నీరుగారుస్తోంది. మళ్లీ ఐదేళ్లు కష్టాలను చూడాల్సి వస్తోందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యా ర్థులు ఫీజులు చెల్లించలేక పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా సమస్యలను పరిష్కరించాలి.

–తిరుమలరెడ్డి, బీటెక్, చిత్తూరు

నగరవాసులు స్వచ్ఛ చిత్తూరుకు ఓటేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్: నగర వాసులు స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ చిత్తూరుకు ఓటు వేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్ పోర్టల్‌లో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోస్టర్లను, వెబ్‌సైట్, క్యూఆర్ కోడ్‌ను అన్ని వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, కమిషనర్ నరసింహప్రసాద్, ఎంహెచ్‌వో లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకానికి ఆహ్వానం

నగరంలోని పొన్నియమ్మ, షిరిడీ విశ్వసాయిబాబా మహా కుంభాభిషేక మహోత్సవాలకు విచ్చేయాలని ధర్మకర్త సీ.కె.లావణ్య కోరారు. ఈ మేరకు ఆమె బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ, ఎస్పీ మణికంఠ చందోలుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆమె మాట్లాడుతూ మార్చి 15 నుంచి 17వ తేదీ వరకు పొన్నియమ్మ గ్రామదేవత, ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు షిరిడీ విశ్వసాయి మహాకుంభాభిషేక మహోత్సవ వేడుకలు నిర్వహిస్తామన్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పీలకు వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

పని ప్రదేశాల్లో మహిళల ఇబ్బందులపై కమిటీ



మాట్లాడుతున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

చిత్తూరు అర్బన్: పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు వేధింపుల నియంత్రణ కోసం చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మహిళా సంక్షేమ కమిటీను నియమించామని కమిషనర్ నరసింహ ప్రసాద్ అన్నారు. కార్యాలయంలో బుధవారం జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలపై వేధింపులు, లైంగిక దాడుల నివారణకు మహిళా అధికారి, స్వచ్ఛంద సంస్థ, మహిళా న్యాయవాదితో కలిసి కమిటీనే ఏర్పాటు చేశామన్నారు. ఇందులో అసిస్టెంట్ సిటీ ప్లానర్ సుభప్రద ప్రిసైడింగ్ అధికారిగా, డీఈ శ్రావణి కన్వీనర్‌గా, కార్యాలయ ఉద్యోగి తనూజ, ఎన్జీవోగా శోభారాణి, న్యాయవాది నిషితను సభ్యులుగా నియమించామన్నారు. మహిళలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు వచ్చినా, తన దృష్టికి, కమిటీ దృష్టికి తీసుకెళితే తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ ప్రసాద్, ప్రజారోగ్యశాఖ అధికారి డా.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

డెప్యుటేషన్‌తో వైద్యం దూరం



గుడిపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

గుడిపాల: గుడిపాల మండలంలోని గుడిపాల, బొమ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ నలుగురు వైద్యులు ఉండేవారు. ఒకరు ఓపీతోపాటు ఆరోగ్య కేంద్రంలోని వ్యవహారాలు చూసేవారు. మరో డాక్టర్ 104 వాహనంలో గ్రామాల్లోని రోగులకు వైద్యసేవలు అందించేందుకు వెళ్తుంటారు. ఇక్కడ ఉన్న ఇద్దరు వైద్యులను డెప్యుటేషన్‌పై పంపించేశారు. గుడిపాలలో పనిచేస్తున్న డాక్టర్ చంద్రమహేష్‌ను చిత్తూరు రూరల్ మండలం బీఎన్‌ఆర్‌పేట ఆస్పత్రికి, బొమ్మసముద్రంలో పనిచేస్తున్న డాక్టర్ అనూష చిత్తూరు డీఎంహెచ్‌ఓ ఆస్పత్రికి డెప్యూటేషన్‌పై వెళ్లారు. దీంతో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒకే డాక్టర్ ఓపీ సేవలతో పాటు 104 వైద్యసేవలకు సంబంధించి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. తరచూ ఆస్పత్రికి గర్భిణులు ప్రసవం కోసం వస్తుంటారు. కాన్పులు చేయాలంటే వైద్యులు తప్పకుండా ఉండాల్సిందే. అటువంటి సమయంలో 104 సేవలకు గుడ్‌బై చెప్పాల్సిన అవసరం ఏర్పడుతుంది. దీంతోపాటు చెన్నై–బెంగళూరు జాతీయ రహదారి పక్కనే ఈ రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు 104 వైద్యసేవల్లో ఉన్న డాక్టర్ వెంటనే ఆస్పత్రికి వచ్చి చికిత్సలు చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 104వైద్యసేవలకు ప్రత్యేకంగా డాక్టర్‌ను నియమించి గ్రామాల్లో వైద్యసేవలు అందించేవారు. ఇంటింటికీ వెళ్లి రోగులకు చికిత్సలు చేసి వచ్చేవారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వైద్యుల కొరత రావడంతో రోగులు అల్లాడిపోతున్నారు. గతంలో 104 సేవల్లో వైద్యులు సెలవు పెడితే బఫర్ డాక్టర్లను ప్రభుత్వం నియమించేది. ప్రస్తుతం ఆ ఊసే కనిపించడం లేదు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని వైద్యులను నియమించి వైద్యసేవలు అందజేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చరిత్రాత్మకం.. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం

వైఎస్సార్ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీ రెడ్డెప్ప



ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

చిత్తూరు కార్పొరేషన్: యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. జిల్లా పార్టీ కార్యాలయంలో చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ వైఎస్సార్ చిత్రపటానికి పూజలు చేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. జెడ్పీలో వైఎస్సార్ విగ్రహనికి పూలమాలవేసిన చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీ రెడ్డెప్ప శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు. పేదల కష్టాలను తీర్చడంలో వైఎస్సార్ మార్క్‌ను జగనన్న కొనసాగిస్తున్నారని చెప్పారు. ఎన్ని అవరోధాలు వచ్చినా ఇచ్చిన మాట కోసం వెనక్కి తగ్గని నైజం వారిదన్నారు. కూటమి హామీల అమలుపై ప్రజలు విసిగిపోయారని చెప్పారు. ఓటువేసినందుకు బాధపడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి, స్టాండింగ్ కమిటీ చైర్మన్ భారతి, నాయకులు గాయత్రీదేవీ, లీనారెడ్డి, హరిణిరెడ్డి, కృష్ణమూర్తి, జ్ఞానజగదీష్, కేపీ శ్రీధర్, జయపాల్, ప్రకాష్, అంజలిరెడ్డి, రాహుల్‌రెడ్డి, మధుసూదన్, అను, త్యాగ, శిరీష్‌రెడ్డి, హేమారెడ్డి, నారాయణ, చాన్‌బాషా, ప్రతిమరెడ్డి, మనోజ్‌రెడ్డి, మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళెం: యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) ఆవిర్భావం చారిత్రాత్మక ఘట్టం, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధన కోసం ఆవిర్భవించిన పార్టీ అని పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కరిడివారిపల్లెలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి సునీల్‌కుమార్, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించి నేటితో 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. పార్టీ ఆరంభం నుంచి ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించిందన్నారు. 2019లో జగన్ మోహన్ రెడ్డి సీఎంగా అధికారం చేపట్టి అనేక పథకాలకు శ్రీకారం చుట్టి ప్రజా సంక్షేమానికి బాటలు వేశారని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో పింఛన్ల మినహా మరే పథకం అమలుకు నోచుకోలేదన్నారు. రైతులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, మహిళలు, రైతు భరోసా, నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాలు, ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకునేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్‌రాజా మాట్లాడుతూ, రాష్ట్రంలో జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి గోవిందస్వామి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు పాలాక్షిరెడ్డి, వైద్య విభాగం అధ్యక్షులు మణిరాజ్, ఈడిగ, కురబ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్లు ఎల్లప్ప, అమర నాథ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు నాగరాజ, మండల యూత్ అధ్యక్షులు గజేంద్ర, సీనియర్ నాయకులు థామస్, రాఘవరెడ్డి, రఘుపతిరాజు, శ్రీనివాసులు, నాయకులు షాకీర్, ఖాదర్, ముభారక్, గోవిందన్, కుమారస్వామి, భాస్కర్, బాలాజీ, మార్కొండ, సోషియల్ మీడియా అధ్యక్షులు శైలేష్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



బంగారుపాళెం: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సునీల్‌కుమార్, నాయకులు



ఐరాల: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు



చిత్తూరు: జెండావందనం చేస్తున్న విజయానందరెడ్డి, చంద్రశేఖర్

ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ

ఐరాల: నిరంతరం ప్రజల పక్షాన నిలవడమే పార్టీ ప్రధాన లక్ష్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బజారువీధిలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. వైఎస్ గేటులో పార్టీ నేతలు విజయనాథ్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు.



పూతలపట్టు: కేక్‌కట్ చేస్తున్న నాయకులు

ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

పూతలపట్టు: మండల కేంద్రంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం రాష్ట్ర మేధావుల వేదిక కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సర్పంచ్ మాసిల్లా మణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, మండల కో- ఆప్షన్ మెంబర్ ఖాదరవల్లి, షణ్ముగం, మల్లికార్జున శెట్టి, శ్రీనివాసులు శెట్టి, రమణ, రాజేంద్రన్, నాయకులు పాల్గొన్నారు.

పని భారం తగ్గించాలని కార్యదర్శుల వినతి



ఐరాల ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి

ఐరాల: పని భారం తగ్గించాలని ఐరాల ఎంపీడీఓ ధనలక్ష్మికి బుధవారం పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. వివిధ రకాల సర్వేలు, గ్రామ పంచాయతీకి సంబంధించిన పలు టార్గెట్లతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ఒత్తిడి తగ్గించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని కోరారు.

ఉపాధ్యాయులకు సీఆర్‌సీ సమావేశాలు

తవణంపల్లె: మండలంలోని తవణంపల్లె, అరగొండ, తొడతర పాఠశాలల్లో బుధవారం ఉపాధ్యాయులకు సీఆర్‌సీ సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో హెచ్‌ఎం దేవరాజులు రెడ్డి మాట్లాడుతూ సి, డి గ్రేడ్ విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరచాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల మానసిక ఒత్తిడి తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపరచుటకు ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలు బోధన చేయాలన్నారు. సమావేశంలో సీఆర్‌సీ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్



రామలక్ష్మి

చిత్తూరు రూరల్(కాణిపాకం): ఆస్పత్రిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్‌తో కూడిన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని డాక్టర్ రామలక్ష్మి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు రామలక్ష్మి పేర్కొన్నారు. చిత్తూరు నగరంలోని తన ఆస్పత్రిలో ఆమె బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆస్పత్రిలో కొత్తగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు రీయింబర్స్‌మెంట్‌తో వైద్యం అందించే సౌకర్యం ఉందన్నారు. ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.